


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 324 | జులై 22 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-






## ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

# ఏజెంట్ల రాజ్యమా..?

- ఏజెంట్ చేయి తడపనిదే పని జరగదనే ఆరోపణలు..!
- ప్రతి ఫైల్‌కు మధ్యవర్తుల ద్వారానే డబ్బుల వసూళ్లా..?
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెంట్ల రాజ్యమా..?
- ప్రభుత్వ కార్యాలయమా..? లేక ఏజెంట్ల అడ్డాగా మారిందా..?




DATE 01-04-2026

DOCUMENTS WRITERS ASSOCIATION
MULUGU

| | | |
|---|---|---|
| 1. | E.C. APPLICATION | RS. 700/- |
| 2. | C.C. APPLICATION | RS. 1000/- |
| 3. | SINGLE SEARCH APPLI. | RS. 700/- |
| 4. | MARKET VALUE APPLI. | RS. 300/- |
| 5. | MARRIAGE APPLI. | RS. 2000/- |
| 6. | RECTIFICATION DEED | RS. 3000/- |
| 7. | SALE DEED | RS. 5000/- |
| 8. | GIFT DEED | RS. 5000/- |
| 9. | MORTGAGE DEED | RS. 3000/- |
| 10. | RECEIPT DEED | RS. 3000/- |
| 11. | LEASE DEED | RS. 5000/- |
| 12. | PARTITION DEED | RS. 5000/- |
| 13. | WILL DEED | RS. 5000/- |
| 14. | SPECIAL MARRIAGE | RS. 3000/- |

NOTE: THOSE WHO VIOLATE THE RULES OF THE ASSOCIATION WILL BE FINED RS. 10,000/-.

FROM:
DOCUMENT WRITER ASSOCIATION - MULUGU DIST




**మన దునియా,ములుగు జిల్లా:జులై 21 ప్రతినిధి**

ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్ల ఆధిపత్యం పెరిగిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భూముల రిజిస్ట్రేషన్లు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు, ఇతర సేవల కోసం వచ్చే ప్రజలు నేరుగా కార్యాలయాన్ని ఆశ్రయిస్తే పనులు సకాలంలో జరగవని, ఏజెంట్ ద్వారా వెళ్తేనే ఫైళ్లు వేగంగా కదులుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, ప్రతి ఫైల్‌కు ఒక నిర్దిష్ట మొత్తాన్ని ఏజెంట్ల ద్వారా వసూలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. కార్యాలయంలోకి నేరుగా వెళ్లిన ప్రజలకు వివిధ కారణాలు చూపుతూ ఆలస్యం చేస్తున్నారని, చివరకు ఏజెంట్లనే ఆశ్రయించాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇంకా డాక్యుమెంట్ రైటర్ల దుకాణాల్లో ఏ పనికి ఎంత తీసుకోవాలనే రేట్లు ముందుగానే నిర్ణయించబడ్డాయని, ఆ మేరకే వసూళ్లు జరుగుతున్నాయనే

(మిగతా 2వ పేజీలో..)

## ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..

- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్
- ఢిల్లీలో కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తత

2



## విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ
- పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర



(మిగతా 2వ పేజీలో..)

## హైడ్రా తరహాలో మరో ప్రభుత్వ సంస్థ

**ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు కొత్త సంస్థ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయం**

**మన దునియా,హైదరాబాద్: జులై 21**

తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరగకపోవడంతో, ప్రభుత్వ ఆదాయానికి పలువురు అక్రమార్కులు గండి కొడుతున్నారని గుర్తించిన అధికారులుదీంతో హైడ్రా తరహాలో మరో సంస్థను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డికి సూచించిన అధికారులువాణిజ్య పన్నులు, గనులు, పౌర సరఫరాలు,

(మిగతా 2వ పేజీలో..)



## ‘సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు’.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

- విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్
- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో ‘జెన్-జెడ్’ ఉద్యమం తప్పదని తాను పదినెలల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# హైడ్రా తరహాలో మరో ప్రభుత్వ సంస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల్లో అవినీతి జరగకుండా అన్ని శాఖలకు ఒకే నిఘా విభాగం ఉండాలని తెలిపిన రేవంత్ రెడ్డి ఈ నిర్ణయంతో అన్ని శాఖలపై మంత్రులు పట్టు కోల్పోతారని, నేరుగా రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే అన్ని శాఖలు పనిచేసే పరిస్థితి ఏర్పడుతుందని నిపుణుల విమర్శలు

## ‘సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు’.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

## రాజకీయ నాటకాలు వద్దు: కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు

వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య

బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



# ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..

నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి. చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

# విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్

నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ‘మంగళ్ మిలన్’ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను ‘బొద్దింకలతో’ పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెంట్ల రాజ్యమా..?

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ డబ్బులు ఎవరికి చేరుతున్నాయి? మధ్యవర్తుల పాత్ర ఏమిటి? అధికారుల పర్యవేక్షణ ఉందా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందాల్సి ఉండగా, మధ్యవర్తుల ప్రమేయం తప్పనిసరి అవుతోందనే ఆరోపణలు నిజమైతే అది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై స్టాంపులు-- రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం ప్రత్యేక విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల వివరణ ఏమిటి? ఏజెంట్ల వ్యవస్థకు అధికారిక అనుమతి ఉందా? ప్రజలు నేరుగా తమ పనులు చేసుకునే పరిస్థితి ఎందుకు కనిపించడం లేదు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంది.

పూర్తి వివరాలు మరో సంచికలో

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..
# జోరందుకున్న రుతుపవనాలు! మళ్లీ వర్షాల సందడి

మన దునియా,హైదరాబాద్, జూలై 21




బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని భారత వాతావరణ శాఖ (IMD) వెల్లడించింది. ఈ నెల 23, 24 తేదీల్లో ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలకు ఆనుకుని మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.దీని ప్రభావంతో రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తాంధ్ర పరిసర ప్రాంతాలపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీంతో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో మంగళవారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపుల సమయంలో బహిరంగ ప్రదేశాల్లో నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎల్-నినోను ఎదుర్కొందాం..రైతులు, ప్రజల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి ఇల్లంబర్తి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి ఇల్లంబర్తి**
**కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశం**
**ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలే మేలు**
**ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి**

మన దునియా,ఆదిలాబాద్/నిజామాబాద్:జులై 21




ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి ఇల్లంబర్తి ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ ఆదిలాబాద్, నిర్మల్, -ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. ఎల్-నినో ప్రభావాన్ని వ్యవసాయ రంగానికే పరిమితం కాదని.. తాగునీరు, సాగునీరు, విద్యుత్, పశుసంవర్ధక, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, భూగర్భ జలాలు, ఇరిగేషన్ తదితర అన్ని రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. శాఖలన్నీ సమిష్టిగా నిలబడి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాలన్నారు. ప్రతి గ్రామంలో రైతులకు వర్షాభావ పరిస్థితులు, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కందులు, పెసర్లు, నువ్వులు, వేరుశనగ, చిరుధాన్యాలు, ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రజల్లో నీటి పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఎల్-నినో బుక్‌లెట్, తెలంగాణ జలసిరి పోస్టర్లను ప్రత్యేక అధికారి, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. సమావేశంలో కలెక్టర్లు రాజర్షి షా, భవేశ్ మిశ్రా, హరిత, ఖానాపూర్, మంచిర్యాల ఎమ్మెల్యేలు బొజ్జు పటేల్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, ఐటీడీఏ పీవో మంద మకరందు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో సాగయ్యే పంటలు వేయాలి

ఎల్నినో ప్రభావంతో వర్షభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగు చేయటమే మేలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్లో ఉమ్మడి జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రివ్యూ నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు అయ్యే అయిల్పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కాయగూరలు, పండ్ల తోటల పెంపకం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సాగుపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్నాలా, పోచారం, సింగీతం, కళ్యాణి, రామడుగు, అలీసాగర్ ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలతోపాటు భూగర్భజలాలు, తాగునీటి సప్లయ్, ప్రత్యామ్నాయ పంటల సాగు, కరంట్ డిమాండ్తదితర అంశాలపై చర్చించారు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న దృష్ట్యా రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.

# ఇసుక వాగు బ్రిడ్జి దగ్గర సైడ్ డ్రైవర్స్ రోడ్డు తెగిపోవడంతో స్తంభించిన రవాణా సౌకర్యం






**ఇసుక వాగు బ్రిడ్జి నిర్మిస్తున్న కాంట్రాక్టరు పని నిర్లక్ష్యానికి 23 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

మన దునియా, వాజేడు ,జులై 21

ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి పెద్ద గొల్లగూడెం మధ్య 163 జాతీయ రహదారిపై ఇసుక వాగు బ్రిడ్జి నిర్మిస్తున్నా నూతన వంతెన కోసం ఏర్పాటు చేసిన డ్రైవర్సను తెగిపోవడంతో మండలంలోని 23 గ్రామాలతో పాటు చతిస్గడ్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లే భారీ వెహికల్స్ రాకపోకలు నిలిచిపోయాయి సమాచారం అందుకున్న ఎంపీడీవో కృపాకర్ వాజేడు ఎస్సై జక్కుల సతీష్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ మరియు ఆర్ఐ కుమారస్వామి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు చతిస్గడ్ నుండి హైదరాబాదు వరకు రవాణా సౌకర్యం ఉన్న ఎన్ హెచ్ హైవే 163 జాతీయ రహదారి వంతెన నిర్మాణం కాంట్రాక్ట్ నిర్లక్ష్యానికి గురి కావడం వలన ఎమర్జెన్సీ పరిస్థితులు లో కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు

# తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం ఏర్పడింది : మల్లు రవి

మన దునియా,హైదరాబాద్:జులై:21




న్యూఢిల్లీ: వర్షాభావ పరిస్థితులబి వల్ల తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర రైతులను ఆదుకోవాలని కోరారు. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జులై 16 నాటికి 243.4 మి.మీ సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 159.1 మి.మీ మాత్రమే నమోదైనట్లు వివరించారు.దీంతో 35 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంట్ 'జీరో అవర్'లో కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయితే, సభ పదేపదే వాయిదా పడటంతో మాట్లాడే అవకాశం దక్కలేదన్నారు.

నీట్ అక్రమాలపై చర్చ జరపాలి: చామల

నీట్ పేపర్ లీక్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ అక్రమాలపై లోక్‌సభలో చర్చ జరపాల ని కోరుతూ ఆయన వాయిదా తీర్మానం ఇచ్చారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి చట్టబద్ధత కల్పించాలి..జేఏసీ నాయకుల విజ్ఞప్తి




మన దునియా,హైదరాబాద్:జులై 21

హైదరాబాద్: భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా ఉద్యమకారుల హక్కులకు భంగం కలగకుండా కమిటీకి చట్టబద్ధత కల్పించాలని జేఏసీ నాయకులువిజ్ఞప్తి చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన జాయింట్ యాక్షన్ కమిటీల (జేఏసీ) ప్రతినిధులు, నాయకులతో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సోమవారం సమావేశమైంది.ఈ భేటీలో ఎమ్మెల్సీ కోదండరామ్, విప్ అద్దంకి దయాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, ఎస్. రాములు నాయక్ పాల్గొని జేఏసీ నాయకుల నుంచి వినతులు స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ 250 గజాల నివాస స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.10 లక్షల సాయం, ఆసరా పెన్షన్, కార్పొరేట్ వైద్యం కోసం హెల్త్ కార్డులు అందించాలని జేఏసీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# దేవాలయాల్లో డిజిటల్ పాలన..భక్తులకు వేగవంతమైన, పారదర్శక సేవలే లక్ష్యం: కొండా సురేఖ

మన దునియా,హైదరాబాద్: జులై 21




హైదరాబాద్ :దేవాదాయ శాఖలో డిజిటల్పరిపాలనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. సామాన్య భక్తులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆమె స్పష్టం చేశారు.ఆలయాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేలా అమలు చేస్తున్న టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ (టామ్స్), యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డుకు సంబంధించిన 'తెలంగాణ ధార్మిక, హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయాల (సవరణ) చట్టం-2025' ముసాయిదా నియమావళి (డ్రాఫ్ట్ రూల్స్)పై బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావు, యాదగిరిగుట్ట ఈవో భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని దేవాలయాల పరిపాలనను సంపూర్ణంగా డిజిటలీకరించే దిశగా 'టామ్స్'లో రూపొందించిన వివిధ మాడ్యూళ్ల పనితీరును మంత్రి సురేఖ పరిశీలించారు. ఆలయ ఆస్తులు, భూముల రక్షణ, ఆదాయ వ్యయాల నమోదు, ఈ-ఆఫీస్ విధానం, భక్తులకు అందించే సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# దొంగనే దొంగా దొంగా అన్నట్లు ఉంది : ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి







- ఒకరు రిగేషన్ ఇంకొకరు ఐటీ మంత్రిగా చేసి కూడా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- టీఆర్ఎస్ కమీషన్లకు కక్కుర్తి పడటంతోనే ఇప్పుడు కరువు వచ్చింది
- బీజేపీ వాళ్ళు ఓటు చోరీ.. సీటు చోరీ.. అన్ని చోరీలే
- తిట్టడమే నేర్పిందా.. మీ బీజేపీ ..?
- తిట్టడం మాకుడా వచ్చు.. కానీ కాంగ్రెస్ పార్టీ అది నేర్పలేదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ధ్వజం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

బీజేపీ బిఆర్ఎస్ వాళ్ళ వ్యవహారం దొంగనే దొంగ దొంగా అన్న చందంగా ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో కలిసి పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి రాష్ట్ర రాజకీయాలు, సాగునీటి అంశాలు, ప్రతిపక్షాల వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకుల తీరు "దొంగనే దొంగా అని అరుస్తున్నట్లుగా" ఉందని వ్యాఖ్యానించారు. గతంలో సాగునీటి, ఐటీ వంటి కీలక శాఖలను నిర్వహించిన నాయకులే ప్రస్తుతం వాస్తవాలపై అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం విచారకరమన్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.బీజేపీపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. ఓట్ల రాజకీయాల నుంచి ప్రజాస్వామ్య విలువల వరకు ప్రతి విషయంలో బీజేపీ "చోరీ రాజకీయాలు" చేస్తోందని ఆరోపించారు. "ఓటు చోరీ, సీటు చోరీ... వారి రాజకీయాలన్నీ ప్రజా తీర్పును అపహాస్యం చేసే విధంగానే ఉంటున్నాయి" అని అన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం అవసరమని, వ్యక్తిగత దూషణలు చేయడం కాంగ్రెస్ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. "తిట్టడం మాకూ వచ్చు... కానీ కాంగ్రెస్ పార్టీ అలాంటి రాజకీయాలను నేర్పలేదు" అని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్ణయాలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఎమ్మెల్యే ఆరోపించారు. కమీషన్ల కోసం ప్రాజెక్టుల రూపకల్పన, అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే నేడు రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. కొందరు నాయకులు వ్యక్తిగత, కుటుంబ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల అంశాన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.డ్యామ్ భద్రత అత్యంత కీలకమైన అంశమని, డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలను విస్మరించి నీటి విడుదలపై ఒత్తిడి తేవడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని అన్నారు. నిపుణుల సలహాలను పక్కనబెట్టి రాజకీయ లబ్ధి కోసం మాట్లాడటం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. "జ్ఞానం ఉండి మాట్లాడుతున్నారా... లేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే మాట్లాడుతున్నారా?" అని ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అసత్య ప్రచారాలు, రాజకీయ విమర్శలతో ప్రభుత్వ పనితీరును దెబ్బతీయాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే డా.. భూపతి రెడ్డి అన్నారు.

## నిషేధితమైన గుండం వాటర్ ఫాల్స్ లోనికి వెళ్లిన వారిపై జరిమానా




**మన దునియా, వాజేడు ,జులై 21**

మలుగు జిల్లా వాజేడు మండలం కొంగాల రేంజ్ దూలాపురంలో ని అక్రమంగా వరంగల్ కు చెందిన నలుగురు వ్యక్తులు గుండం వాటర్ ఫాల్స్ లోనికి వెళ్లడానికి ప్రయత్నించగా వారిపై ట్రేజ్ పాస్ కింద కేసు నమోదు చేసి ఎనిమిది వేల రూపాయలు జరిమాన వేశారు వెంకటాపురం అటవీశాఖ అధికారులు దూలాపురం అటవీ ప్రాంతంలో నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి పై ట్రేస్ పాస్ కేసు నమోదు చేశారు

## తెలంగాణలో మాతాశిశు సంరక్షణ భేష్

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పనితీరుకు కేంద్రం ప్రశంస**

**ప్రోత్సాహకంగా రూ.200 కోట్ల అదనపు నిధులు మంజూరు**

**మన దునియా,హైదరాబాద్:జులై 21**




హైదరాబాద్: మాతా–శిశు ఆరోగ్య సేవల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యుత్తమ పనితీరు కనబరిచిందని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.ఈ మేరకు ప్రోత్సాహకంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.200 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసిందని సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ అదనపు నిధులను రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మాతా–శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర నిధులతో ఎంపిక చేసిన హాస్పిటల్స్‌లోని లేబర్ రూమ్‌లు, ఆపరేషన్ థియేటర్లను జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించేందుకు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు మిడ్ వైఫరీ – లెడ్ కేర్ యూనిట్లు, కంగారూ మదర్ కేర్ (కేఎంసీ) వార్డులు, లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్లను కూడా ఆయా దవాఖానల్లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కేంద్రం అందించిన ఈ నిధులు రాష్ట్రంలో మాతృ, నవజాత శిశు మరణాలను తగ్గించడంలో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌లో సామాన్య ప్రజలకు నాణ్యమైన మాతా–శిశు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ నిధులతో అధిక ప్రసవాలు జరిగే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో తల్లి, గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేలా అడ్వాన్స్‌డ్ ఎక్విప్మెంట్‌తో కూడిన వ్యవస్థలను అందుబాటులోకి తేనున్న ట్లు వెల్లడించారు.

## RFCL పై ఎల్ నినో ఎఫెక్ట్.. ఊపందుకోని వరినాట్లు.. తగ్గిన యూరియా డిమాండ్

**గోడౌన్లలోనే 1.50 లక్షల టన్నుల నిల్వలు**

**కొనుగోళ్లు లేక, కేంద్ర సబ్సిడీ రాక ఆర్థిక ఇబ్బందుల్లో ప్లాంట్**

**ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్ లోనూ మరో లక్ష టన్నుల నిల్వలు**

**మన దునియా,గోదావరిఖని:జులై 21**

గోదావరిఖని : ఎల్–నినో ప్రభావం రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)పై కూడా తీవ్రంగానే చూపుతోంది. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఖరీఫ్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వ్యవసాయ పనులు ప్రారంభం కాలేదు. బావుల ద్వారా సాగు నీరు అందే చోట మాత్రమే వరి నాట్లు వేశారు. మిగతా ప్రాంతాల్లో పనులు జరగకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా డిమాండ్ గణనీయంగా తగ్గిపోయింది.

మార్క్ ఫెడ్ గోడౌన్లలో 1.50 లక్షల టన్నులు

తెలంగాణలో ఏకైక యూరియా ప్లాంట్‌అయిన ఆర్ఎఫ్సీఎల్నుంచి ఎరువుల ఉత్పత్తి కొనసాగుతూనే ఉంది. ఖరీఫ్ అవసరాల దృష్ట్యా ఏప్రిల్, మే నెలల్లో 65 వేల టన్నుల చొప్పున, జూన్‌లో 55 వేల టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు.జులై నెలలో 45 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించగా, ఇటీవల ప్లాంట్లో ఏర్పడిన సాంకేతిక కారణాల వల్ల ఈ నెలలో ఇప్పటివరకు 10 వేల టన్నుల యూరియా ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఇంకా మిగిలిన 11 రోజుల్లో నిర్దేశిత ఉత్పత్తిని సాధించేందుకు మేనేజ్మెంట్ చర్యలు చేపట్టింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఆర్ ఎఫ్ సీఎల్ కు చెందిన సుమారు 2.50 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉండగా... ఇప్పటివరకు కేవలం లక్ష టన్నుల యూరియాను మాత్రమే రైతులు కొనుగోలు చేశారు.




# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం

- ఒకే అంశంపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడంపై ఫైర్
- కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేంటని ప్రశ్న
- ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదు..
- స్వయంగా కోర్టేనని వ్యాఖ్యానించిన జడ్జి
- విచారణకు స్వయంగా హాజరైన కమిషనర్




**మన దునియా,హైదరాబాద్: జులై 21**

ప్రైవేటు భూమి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే అంశానికి సంబంధించి మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనక కారణమేంటని ప్రశ్నించింది. ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు కానీ చట్టానికి అతీతులు కాదని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నంతకాలం వాటిని తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట గ్రామం సర్వే నంబర్లు 1, 2లోని 40 ఎకరాల భూమిలో ఈ నెల 17న హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ శాంతా శ్రీరాం కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాన్ని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ విచారించారు.పిటిషనర్ తరపు న్యాయవాది ఎం.హరీశ్ కుమార్ వాదిస్తూ, కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు భారీ బలగాలతో వచ్చి ప్రహరీ గోడతో పాటు నిర్మాణాలను కూల్చివేశారని తెలిపారు. ఇదే అంశంపై ఇప్పటికే రెండు కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. కోర్టు ఉత్తర్వులు చూపించినా లెక్కచేయకుండా పిటిషనర్‌పై దౌర్జన్యానికి పాల్పడి, అనంతరం పోలీసు కేసు నమోదు చేసి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే నిర్బంధించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తి, అవసరమైతే కమిషనర్‌ను బలవంతంగా కోర్టు ముందు హాజరుపరచాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో రంగనాథ్ స్వయంగా సాయంత్రం 6.30 గంటలకు కోర్టులో హాజరయ్యారు. విచారణ సందర్భంగా ఆయనను ఉద్దేశించి న్యాయమూర్తి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధిక్కరణ పరిపాటిగా మారిందా? అంటూ ప్రశ్నించారు. ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని వ్యాఖ్యానించారు. కోర్టు ఉత్తర్వులను అపహాస్యం చేయడం తగదని, ఏ పని చేసినా చట్టానికి లోబడే చేయాలని స్పష్టం చేశారు.

ఉత్తర్వులు ఎందుకు ఉల్లంఘించారు?

ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉండగా వాటిని ఎందుకు ఉల్లంఘించారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని రక్షిస్తున్నామనే పేరుతో ప్రైవేటు భూమిలోకి ఎలా ప్రవేశిస్తారని నిలదీశారు. ఇప్పుడు అది రక్షణ శాఖ భూమి అని చెబుతున్నట్లయితే సంబంధిత శాఖను ఎందుకు ప్రతివాదిగా చేర్చలేదని ప్రశ్నించారు. డివిజన్ బెంచ్ ఉత్తర్వులు అమల్లో ఉండగానే వాటికి విరుద్ధంగా వ్యవహరించడం న్యాయ ప్రక్రియలో జోక్యం చేసుకున్నట్లేనని వ్యాఖ్యానించారు. హైడ్రా తరఫున అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. జీఎల్ఆర్ సర్వే నంబర్ 243లో 119 ఎకరాలు ప్రభుత్వ భూమి అని, సర్వే పూర్తి చేసి విభజన చేపట్టేందుకు కొంత గడువు ఇవ్వాలని కోరారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కాటూరం మోడల్ స్కూల్‌లో షీ టీం అవగాహన సదస్సు.





**మన దునియా,కాటారం:జులై 21**

భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని మోడల్ స్కూల్లో విద్యార్థినుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, మహిళలపై వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, వ్యక్తిగత భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు తమ కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, మహిళలపై ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు.

## ఇసుక వాగు బ్రిడ్జి కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి గర్భిణీ స్త్రీ ప్రస వించడంతో మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం వెళ్ళుటకుతప్పని తిప్పలు





**మన దునియా, వాజేడు ,జూలై 21**

భారీ వర్షాల మధ్య గర్భిణీ స్త్రీ కి సకాలంలో వైద్యం అధికారుల సమన్వయంతో సురక్షితంగా ఎటునాగం ఏరియా ఆసుపత్రికి తరలింపు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జాతీయ రహదారి ఎన్ హెచ్ 163 ఇసుక వాగు బ్రిడ్జి సమీపంలో రహదారి కొట్టుక పోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సమయస్ఫూర్తితో స్పందించి ఒక గర్భిణీకి సకాలంలో వైద్యం అందించింది ఈరోజు మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు అయ్యవారిపేట గ్రామానికి చెందిన కావేరి అనూష భర్త సత్యనారాయణ ఐదవ కాన్పు కోసం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు వైద్యులు పరీక్షించగా ఆమెకు రక్తహీనత తీవ్రంగా ఉండి హిమోగ్లోబిన్ కేవలం 5 గ్రాములు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు అదే సమయంలో ప్రసవ నొప్పులు ప్రారంభం కావడంతో వెంటనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు ప్రసవానంతరం తల్లి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయాలని నిర్ణయించారు అయితే భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేకపోయింది దీంతో మండల అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో ఎస్సై గ్రామపంచాయతీ ప్రతినిధులు ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు మొదటి గర్భిణీ నీ ఆటోలో పేరూరు నుంచి శ్రీరామ్ నగర్ గ్రామానికి తరలించారు అక్కడి నుంచి గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు రెండు వాగులను దాటి ఎడ్ల బండి మార్గం గుండా అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కోయ వీరాపురం గ్రామానికి చేర్చారు అనంతరం అక్కడ సిద్ధంగా ఉన్న 108 అంబులెన్స్ ద్వారా గర్భిణీని ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు. ఈ మొత్తం ప్రక్రియలో ఆరోగ్య శాఖ సిబ్బంది మండల అధికారులు గ్రామపంచాయతీ ప్రతినిధులు స్థానిక ప్రజలు సమిష్టిగా కృషిచేసి తల్లి శిశువుకు సకాలంలో మెరుగైన వైద్యం అందెలా చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ప్రజాప్రతినిధుల సహకారం ఆరోగ్య సిబ్బంది అంకితభావం ప్రజల ప్రాణాలను కాపాడడంలో ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి నిరూపించింది

## డెంగీపై బ్రహ్మాస్త్రం.. క్యుడెంగా

**అందుబాటులోకి వ్యాధి నివారణ టీకా**

**మన దునియా,ఢిల్లీ:జూలై 21**




ప్రజారోగ్యానికి సవాలు విసురుతున్న 'డెంగీ' మహమ్మారి అంతానికి పరిష్కారం దొరికింది. డెంగీ నివారణకు దేశంలోనే తొలిసారి ఒక టీకా అందుబాటులోకి రాబోతోంది. జపాన్‌కు చెందిన ప్రముఖ బయోఫార్మా సంస్థ తకేడా అభివృద్ధి చేసిన 'క్యుడెంగా' వ్యాక్సిన్ (టీకా)ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) అనుమతి మంజూరు చేసింది. ఈ విషయాన్ని తకేడా బయోఫార్మాసూటికల్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రకటించింది. 4 సంవత్సరాల వయసు నుంచి. 60 ఏళ్ల వయసు వారి వరకు అందరూ ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవచ్చు. గతంలో డెంగీ వ్యాధి బారిన పడిన వారు సైతం, ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్‌లో దాన్నుంచి దీర్ఘకాలం పాటు రక్షణ పొందొచ్చు. ఎటువంటి ముందస్తు పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు. మూడు నెలల విరామంతో 0.5ఎంఎల్ చొప్పున రెండు డోసులు తీసుకోవాల్సి ఉంటుంది. డెంగీలో నాలుగు ఉప రకాల (సెరోటైప్స్) నుంచి రక్షణనిస్తుంది. క్యుడెంగా వ్యాక్సిన్‌ను 2022లో ఆవిష్కరించగా, 43 దేశాలు (భారత్ సహా) అనుమతులు ఇచ్చాయి. ఇప్పటి వరకు 4.3 కోట్ల డోసులను ప్రజలకు ఇచ్చి చూడగా, మంచి ఫలితాలు కనిపించాయి. ఈ టీకా తీసుకున్న ఏడేళ్ల తర్వాత కూడా, 90 శాతం మందికి డెంగీ కారణంగా ఆస్పత్రిలో చేరకుండా రక్షణ లభించినట్టు తెలిసింది. ఇప్పటి వరకు ఏడేళ్ల డేటానే అందుబాటులో ఉంది. కానీ, అంతకుమించి దీర్ఘకాలం రక్షణనిస్తుందని తకేడా చెబుతోంది. పిల్లలు, పెద్దల్లోనూ ఈ టీకా సురక్షితమని, ఎలాంటి దుష్ప్రభావాలు చూపించడం లేదని వెల్లడైంది. ఇప్పటి వరకు డెంగీ నివారణకు చికిత్స ఏదీ లేదు. వైరల్ జ్వరం బారిన పడి, పరిస్థితి తీవ్రంగా మారినా సాధారణ చికిత్సలతోనే కోలుకునేలా చేస్తున్నారు.

## పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో సింగరేణి సంస్థ దేశానికే ఆదర్శం

**ఒకే రోజు 500 మొక్కల నాటడం**




భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఏక్ పేడ్ మా కే నామ్" పిలుపులో భాగంగా, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సి సి వో) దిశానిర్దేశం మేరకు మందమర్రి ఏరియాలో మంగళవారం "మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్" (బృహత్ వృక్షారోపణ కార్యక్రమం) అంగరంగ వైభవంగా జరిగింది. ఈ హరిత మహోత్సవాన్ని మందమర్రి ఏరియా నర్సరీ ప్రాంగణంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ స్వయంగా మొక్క నాటి అధికారికంగా ప్రారంభించారు. ప్రకృతి పరిరక్షణలో సింగరేణి ఆదర్శం: జిఎం శ్రీ ఎన్. రాధాకృష్ణ ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ నల్ల బంగారాన్ని ఉత్పత్తి చేయడమే కాకుండా, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో సింగరేణి సంస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. బొగ్గు తవ్వకాలతో పాటు హరితాహార సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మేము కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు. ప్రతీ ఉద్యోగి ఏడాదికి కనీసం ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని ఒక బాధ్యతగా దత్తత తీసుకుని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియాలోని నర్సరీలో 500 మొక్కలు నాటారు. ఈ బృహత్ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం,జి ఎల్ ప్రసాద్, ఎస్.కె ఏజెంట్ సంతోష్ కుమార్, కేకే ఏజెంట్ ఖాదిర్, ఐ ఈ డి (డి జి యం) కిరణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు విశేష సంఖ్యలో పాల్గొని, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు ప్రతిజ్ఞ పూనారు.

## ఈ-కేవైసీ పూర్తి చేయకపోతే ఆగస్టు నుంచి రేషన్ నిలిపివేత

**జులై 31లోపు ఈ-కేవైసీ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం**

**మన దునియా,హైదరాబాద్: జులై 21**



రాష్ట్రంలోని అన్ని రేషన్ కార్డుదారులు జులై 31లోపు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 76 శాతం రేషన్ కార్డులకు ఈ-కేవైసీ పూర్తికాగా మిగిలిన 24 శాతం కార్డుదారుల వివరాలను అధికారులు రేషన్ డీలర్లకు పంపించారు. గడువులోపు ఈ-కేవైసీ పూర్తి చేయని కార్డులకు ఆగస్టు నెల నుంచి రేషన్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఈ-కేవైసీ పూర్తి చేయని లబ్ధిదారులు రేషన్ కోల్పోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడు సమీప రేషన్ దుకాణం లేదా సంబంధిత కేంద్రంలో వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.

## రేప (జూలై 22) 'ఎల్ నినో'పై తొలి సమావేశం..నిపుణుల కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి వెల్లడి

**మన దునియా,హైదరాబాద్: జులై 21**

హైదరాబాద్ : ఎల్ నినో కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల నుంచి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నిపుణుల కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈనెల 22న ప్రజాభవన్‌లో నిపుణుల కమిటీ తొలి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం బీఆర్కే భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతు కమిషన్ బృందంతో చిన్నారెడ్డి సమావేశమై రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగిన నివేదిక, సూచనలు అందించేందుకు ప్రభుత్వం ఈ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కమిటీకి వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి కన్వీనర్‌గా, మరో 25 మంది ప్రతినిధులు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై రైతు కమిషన్ రూపొందించిన రెండు ప్రత్యేక నివేదికలను ఈ సందర్భంగా నిపుణుల కమిటీ చైర్మన్ చిన్నారెడ్డికి కమిషన్ బృందం అందజేసింది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల ఆకస్మిక దాడులు..

కీలక పత్రాలు స్వాధీనం



**మన దునియా,మహబూబాబాద్ జిల్లా తొర్రూరు:జులై 21**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సర్కిల్ పరిధిలోని తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలా ల్లో అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు నిన్న ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు.ఇటీవల అందిన ఫిర్యాదులు, విశ్వసనీయ సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడుల్లో పలువురు అక్రమ వడ్డీ వ్యాపారుల వద్ద నుంచి ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, అప్పులకు సంబంధించిన రికార్డులు, ఇతర కీలక పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. వడ్డీ వ్యాపారానికి సంబంధించి అవసరమైన అనుమతులు లేకుండా అధిక వడ్డీలు వసూలు చేయడం, అప్పుల పేరుతో ప్రజలను వేధించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడినా లేదా ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు బలవంతంగా తీసుకుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ప్రజలు అత్యవసర అవసరాల కోసం గుర్తింపు పొందిన బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థల ద్వారానే రుణాలు తీసుకోవాలని, చట్టవిరుద్ధ వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అక్రమ వడ్డీ వ్యాపారాలను పూర్తిగా అరికట్టేందుకు ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు.

# సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?

ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.




# సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.

**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (ప్రాఖీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (ప్రాఖీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.




# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం  లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని



హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి.  ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# రోహిత్, కోహ్లీలను జట్టు నుంచి తీయడం అసాధ్యం: అశ్విన్



**రోహిత్, కోహ్లీలను జట్టు నుంచి తొలగించడం దాదాపు అసాధ్యమన్న అశ్విన్**

**వారి అద్భుతమైన రికార్డులు, అభిమానుల మద్దతే ఇందుకు కారణమని వెల్లడి**

**బ్యాటర్లతో పోలిస్తే బౌలర్లను తొలగించడం సులభమని వ్యాఖ్య**

**భవిష్యత్తులో బౌలర్లకు కూడా అలాంటి మద్దతు లభించాలని ఆకాంక్ష**

భారత జట్టులోని సీనియర్ స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను జట్టు నుంచి తొలగించడం దాదాపు అసాధ్యమని టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. వారి అద్భుతమైన ట్రాక్ రికార్డులు, అపారమైన అభిమాన గణమే ఇందుకు ప్రధాన కారణాలని ఆయన విశ్లేషించాడు.తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల భవిష్యత్తుపై జరుగుతున్న చర్చపై ఆయన స్పందిస్తూ.. వన్డే ఫార్మాట్‌లో కొనసాగాలని రోహిత్, కోహ్లీ భావిస్తే, వారిని జట్టు నుంచి తప్పించడం అటు మేనేజ్‌మెంట్‌కు గానీ, ఇటు సెలెక్టర్లకు గానీ అంత సులభం కాదని పేర్కొన్నారు. లార్డ్స్ వేదికగా జరిగిన చివరి వన్డేలో రోహిత్ అజేయ సెంచరీతో (138) విమర్శలకు దీటైన సమాధానమిచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశాడు."ముందుగా వారికున్న అద్భుతమైన ట్రాక్ రికార్డును గమనించాలి. రోహిత్ వన్డేల్లో దాదాపు 12,000 పరుగులు సాధించారు. రెండోది, వారిద్దరూ అగ్రశ్రేణి స్టార్ బ్యాటర్లు. వారి ఆటను వీక్షించేందుకే లక్షలాది మంది అభిమానులు స్టేడియాలకు తరలివస్తారు. అటువంటి ఆటగాళ్లను జట్టు నుంచి తొలగిస్తే తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వస్తుంది," అని అశ్విన్ వివరించాడు. అయితే, బ్యాటర్ల విషయంలో ఉన్న ఈ సానుకూల పరిస్థితి బౌలర్లకు ఉండదని అశ్విన్ పేర్కొన్నాడు. మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్ వంటి స్టార్ బౌలర్లను జట్టు నుంచి తప్పించినప్పుడు, బ్యాటర్ల విషయంలో వచ్చినంతగా ప్రజా వ్యతిరేకత రాదని ఆయన అభిప్రాయపడ్డాడు. భవిష్యత్తులో బౌలర్లకు కూడా ఇదే స్థాయి అభిమాన మద్దతు లభించాలని, వారి ఎంపిక కూడా సెలెక్టర్లకు కష్టతరంగా మారాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపాడు.

# గంభీర్ కూడా బాధ్యత తీసుకోవాల్సిందే.. టీమిండియా ఓటమిపై మాజీ కెప్టెన్ ఫైర్



**గంభీర్‌పై మాజీ కెప్టెన్ శ్రీకాంత్ విమర్శలు**

**టీమ్ మేనేజ్‌మెంట్ బాధ్యత వహించాలని డిమాండ్**

**వరుస మార్పులతో ప్రపంచకప్‌కు సిద్ధం కాలేమని వ్యాఖ్య**

**కేఎల్ రాహుల్ బ్యాటింగ్ స్థానంపై అసంతృప్తి**

**బలమైన జట్లపై విజయాలే అసలు ప్రమాణమన్న మాజీ కెప్టెన్**


ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు యాజమాన్యంపై మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర విమర్శలు చేశారు. వరుసగా జట్టులో మార్పులు చేయడం, సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఇలాంటి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. 2027 ప్రపంచకప్‌కు ఇలాగే సిద్ధమైతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో కోల్పోయిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్‌లో స్పందించారు. జింబాబ్వే, శ్రీలంక, వెస్టిండీస్‌లాంటి జట్లపై విజయాలు సాధిస్తేనే భారత జట్టు మళ్లీ ఫామ్‌లోకి వచ్చిందని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. బలమైన జట్లపై గెలిచినప్పుడే అసలు ప్రమాణం తెలుస్తుందని పేర్కొన్నారు. టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు గంభీర్ కూడా ఈ ఫలితాలకు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వన్డే ప్రపంచకప్‌కు ముందు చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఉండటంతో ఇప్పుడైనా స్థిరమైన జట్టును తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. లార్డ్స్ వన్డేలో బ్యాటింగ్ ఆర్డర్‌పైనా శ్రీకాంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భారీ లక్ష్యాన్ని ఛేదించే సమయంలో కేఎల్ రాహుల్‌ను ఆరో స్థానంలో పంపడం అర్థంలేని నిర్ణయమన్నారు. రోహిత్ శర్మ ఔటైన వెంటనే విరాట్ కోహ్లీకి తోడుగా రాహుల్‌ను పంపాల్సిందని అభిప్రాయపడ్డారు. 2023 ప్రపంచకప్‌లో కోహ్లీతో కలిసి రాహుల్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన విషయాన్ని గుర్తు చేశారు. మ్యాచ్ దాదాపు చేజారిపోయిన తర్వాత అతణ్ని క్రీజులోకి పంపడం వల్ల ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు.

# రోహిత్ మాటలు అప్పట్లో నమ్మలేదు.. ప్రపంచకప్‌లో అదే నన్ను మార్చింది: సంజూ శాంసన్



టీ20 ప్రపంచకప్-2026లో తొలుత తుది జట్టులో చోటు దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యానని భారత వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విఫలమైన తర్వాత ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణించడంతో తన ప్రపంచకప్ అవకాశాలు ముగిసిపోయాయని భావించినట్లు చెప్పాడు. ఆ సమయంలో రోహిత్ శర్మ ధైర్యం చెప్పినా తాను ఆ మాటలను నమ్మలేకపోయానని జియోస్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. ప్రపంచకప్ ప్రారంభమైన తొలి నాలుగు, ఐదు రోజులు ఆ నిరాశ నుంచి బయటపడలేకపోయానని సంజూ చెప్పాడు. ఆ తర్వాత తన ఆలోచనా విధానాన్ని మార్చుకుని.. అసలు తాను క్రికెట్ ఎందుకు ఆడుతున్నానో తనను తాను ప్రశ్నించుకున్నానని వివరించాడు. అదే తనలో మళ్లీ ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, మానసికంగా బలంగా మారేందుకు దోహదపడిందని పేర్కొన్నాడు.వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌కు ముందు మరింత మెరుగ్గా సిద్ధమయ్యానని సంజూ తెలిపాడు. ఆ మ్యాచ్‌లో ప్రతి షాట్ సహజంగానే వచ్చిందని, అది తన కెరీర్‌లో ప్రత్యేకమైన ఇన్నింగ్స్‌గా నిలిచిపోతుందని అన్నాడు. వికెట్లు పడుతుండటంతో సాధారణ ఆట తీరును మార్చుకుని పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేశానని వివరించాడు.ఇక న్యూజిలాండ్ సిరీస్ తనకు పెద్ద గుణపాఠం నేర్పిందని సంజూ చెప్పాడు. ఎక్కువసేపు ప్రాక్టీస్ చేయడం కంటే మానసికంగా ప్రశాంతంగా ఉండటమే ముఖ్యమని తన భార్య చెప్పిన మాటలు అప్పుడే అర్థమయ్యాయని పేర్కొన్నాడు. తాను సాధించిన విజయాల్లో దేవుడి ఆశీర్వాదమే ఎక్కువని, ఆ ప్రపంచకప్ ఇన్నింగ్స్ జీవితాంతం గుర్తుండిపోతుందని సంజూ భావోద్వేగంగా చెప్పుకొచ్చాడు.

# 2027 వన్డే వరల్డ్‌కప్‌కు రవిశాస్త్రి డ్రీమ్ టీమ్ ఇదే!



దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఉమ్మడి వేదికలుగా 2027 ప్రపంచకప్

సీనియర్లు, జూనియర్ల కాంబినేషన్ తో జట్టును ఎంపిక చేసిన రవిశాస్త్రి

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు చోటు

2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, టీమిండియా స్క్వాడ్‌పై ముందస్తు చర్చలు ఊపందుకున్నాయి. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఉమ్మడి వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తన 15 మంది సభ్యుల డ్రీమ్ టీమ్ ను ప్రకటించారు. సీనియర్ల అనుభవం, యువకుల ఆవేశాన్ని సమతుల్యం చేస్తూ ఈ జట్టును రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల వన్డే భవిష్యత్తుపై అనేక ఊహాగానాలు వస్తున్నప్పటికీ... 2027 వరల్డ్‌కప్‌లో వీరిద్దరు భారత్‌కు అత్యంత కీలకమని రవిశాస్త్రి అభిప్రాయపడ్డారు. ఐసీసీ మెగా టోర్నీల్లో వీరి అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇక శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించగా, ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను కూడా జట్టులోకి తీసుకున్నారు.రవిశాస్త్రి ఎంచుకున్న పేస్ దళంలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలతో పాటు సీనియర్ స్వింగ్ బౌలర్ భువనేశ్వర్ కుమార్‌కు చోటు దక్కడం విశేషం. సౌతాఫ్రికాలోని సీమ్, బౌన్స్ పిచ్‌లపై ఈ అనుభవజ్ఞులైన పేసర్లు ప్రత్యర్థులను దెబ్బతీయగలరని రవిశాస్త్రి పేర్కొన్నారు. అయితే, మరోవైపు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా వంటి యువ పేసర్లను ప్రోత్సహిస్తున్నారు.రవిశాస్త్రి ఎంపిక చేసిన 2027 వన్డే వరల్డ్‌కప్ టీమిండియా జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ, భువనేశ్వర్ కుమార్.

## కోహ్లీ మాటలు బాగా పని చేశాయి.. అవసరమైన సమయంలో నాకు అండగా నిలిచాడు: పీవీ సింధు

జపాన్ ఓపెన్ బీడబ్ల్యూఎఫ్ సూపర్ 750 టైటిల్ గెలుచుకున్న పీవీ సింధు

2019 తర్వాత సింధుకు ఇదే తొలి మేజర్ టైటిల్

విరాట్ కోహ్లీతో సంభాషణ ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి

అవసరమైన సమయంలో కోహ్లీ తనకు అండగా నిలిచాడన్న సింధు

అతడు చెప్పిన ప్రతి మాట తన మదిలో నిలిచిపోయిందన్న స్టార్ షట్లర్

భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు తన సత్తా ఏమాత్రం తగ్గలేదని నిరూపించింది. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మేజర్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. జపాన్ ఓపెన్ బీడబ్ల్యూఎఫ్ సూపర్ 750 టోర్నమెంట్‌లో చారిత్రక విజయం సాధించింది. ఫైనల్‌లో తన చిరకాల ప్రత్యర్థి, వరల్డ్ నంబర్ 3 క్రీడాకారిణి అకానే యమగూచిని చిత్తు చేసి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించిన సింధు 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో గెలుపొందింది. ఈ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళగా సింధు చరిత్ర సృష్టించింది.2019లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ గెలిచిన తర్వాత సింధుకు ఇదే తొలి మేజర్ బీడబ్ల్యూఎఫ్ టైటిల్ కావడం విశేషం. గత కొంతకాలంగా గాయాలు, ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న సింధు, ఈ విజయంతో ఘనంగా పునరాగమనం చేసింది. తనలో ఆత్మవిశ్వాసం నింపిన ఒక ఆసక్తికర విషయాన్ని సింధు పంచుకుంది. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో జరిపిన సంభాషణ తనలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపింది. "మా మధ్య ఏం జరిగిందనేది మా మధ్యే ఉంటుంది. కానీ అవసరమైన సమయంలో ఆయన నాకు అండగా నిలిచారు. ఆయన ఎక్కువగా మాట్లాడలేదు, కానీ చెప్పిన ప్రతి మాట నా మదిలో నిలిచిపోయింది. కొన్ని సంభాషణలు మన ఆలోచనా విధానాన్ని మారుస్తాయి. ఇది అలాంటిదే" అని సింధు వివరించింది. రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన ఏకైక భారత మహిళా షట్లర్‌గా రికార్డు ఉన్న సింధు, ఈ విజయంతో మళ్లీ గెలుపు బాట పట్టింది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# సరికొత్త బిజినెస్ ప్రారంభించిన నటి సాక్షి అగర్వాల్!



'ఓకూ' పేరుతో న్యూట్రిషన్ కంపెనీని ప్రారంభించిన సాక్షి అగర్వాల్

నాణ్యమైన పోషకాహార ఉత్పత్తులను అందించడమే లక్ష్యమని వెల్లడి

తన కంపెనీకి తానే బ్రాండ్ అంబాసిడర్ గా ఉండటం గర్వంగా ఉందన్న సాక్షి

దక్షిణాది సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాక్షి అగర్వాల్, ఇప్పుడు వ్యాపార రంగంలోకి అడుగుపెడుతూ తన ఐదేళ్ల కలను నిజం చేసుకున్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని 'ఓకూ' పేరుతో ఒక ప్రీమియం పెర్ఫార్మెన్స్ న్యూట్రిషన్ కంపెనీని ఆమె అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి లోనైన సాక్షి, ఈ బ్రాండ్ రూపుదిద్దుకోవడానికి తాను గత ఐదేళ్లుగా నిరంతరం పరిశోధనలు చేస్తూ, ఉత్పత్తుల నాణ్యత విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అత్యుత్తమ నాణ్యత కలిగిన పోషకాహార ఉత్పత్తులను అందించడమే తన ప్రధాన ధ్యేయమని ఆమె తెలిపారు. మార్కెట్లో చాలా న్యూట్రిషన్ బ్రాండ్లకు సినీ ప్రముఖులు కేవలం అంబాసిడర్లుగా మాత్రమే పరిమితమవుతారని, కానీ తాను శ్రమించి స్థాపించిన ఈ సంస్థకు తానే స్వయంగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. వరుస షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను ప్రారంభించినట్లు వివరించారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, తమిళంలో 'రాజా రాణి', 'కాలా', 'విశ్వాసం', 'సిండ్రెల్లా', 'టెడ్డీ', 'అరణ్మనై 3' వంటి హిట్ సినిమాల్లో నటించి, 'బిగ్‌బాస్ తమిళ్' ద్వారా విశేష ప్రజాదరణ పొందిన సాక్షి, ఇప్పుడు బిజినెస్ ఉమెన్‌గా కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నటిగా అలరిస్తూనే వ్యాపారవేత్తగా కూడా విజయం సాధించాలని అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.


# షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయం

కాకినాడ పోర్ట్ పరిసరాల్లో 'చీదీఖ111' షూటింగ్

యాక్షన్ సీన్ చిత్రీకరిస్తుండగా కాలుజారి కిందపడ్డ బాలయ్య

గాయం స్వల్పమైనదేనని ప్రకటించిన వైద్యులు

నటసింహం, స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతున్న తన తాజా చిత్రం 'చీదీఖ111' షూటింగ్‌లో ప్రమాదానికి గురయ్యారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మంచు మనోజ్‌తో కలిసి ఒక హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ అనుకోకుండా కాలుజారి కిందపడటంతో ఆయన మోకాలికి స్వల్ప గాయమైంది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే చిత్ర యూనిట్ సభ్యులు షూటింగ్‌ను అక్కడికక్కడే నిలిపివేసి, ఆయనను తక్షణ చికిత్స కోసం సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని వైద్యుల బృందం బాలకృష్ణకు ప్రాథమిక చికిత్స అందించడంతో పాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను పూర్తి చేసింది. ఈ గాయం చాలా స్వల్పమైనదేనని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే, త్వరగా కోలుకోవడానికి కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు వైద్యులు సూచించారు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ విజయం తర్వాత బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండవ చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. కాకినాడ షెడ్యూల్‌లో రిస్కీ యాక్షన్ దృశ్యాలను తెరకెక్కిస్తున్న సమయంలో ఈ అనుకోని సంఘటన జరిగిందనే వార్త సోషల్ మీడియాలో వ్యాపించడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా స్థిరంగా ఉందని, ఆసుపత్రి నుంచి త్వరలోనే డిశ్చార్జ్ అయి తిరిగి కోలుకుంటారని సమాచారం.



# రేపు 'చెన్నై లవ్ స్టోరీ' ప్రీ రిలీజ్ ఈవెంట్... ముఖ్య అతిథిగా మెగాస్టార్

**జూలై 22న ఘనంగా జరగనున్న ప్రీరిలీజ్ వేడుక**

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న చిరంజీవి**

**జూలై 24న థియేటర్లలోకి రానున్న చిత్రం**

విడుదలకు సిద్ధమవుతున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రం ప్రీ-రిలీజ్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జూలై 22న నిర్వహించనున్న ఈ వేడుకకు ఆయన రాక ఖరారు కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రం జూలై 24న థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది. ఈ మెగా ఈవెంట్‌తో చిత్ర ప్రమోషన్లు మరింత ఊపందుకోనున్నాయి. మెగాస్టార్ చిరంజీవి ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారనే వార్తతో అభిమానుల్లో నూతనోత్సాహం నెలకొంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అంశం ట్రెండింగ్‌గా మారింది. ఈ వేడుకకు సంబంధించిన వేదిక, ఇతర వివరాలు తెలుగు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సినిమా విడుదలకు కేవలం రెండు రోజుల ముందు ఈ గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించడం ద్వారా చిత్రాన్ని ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లాలని చిత్ర బృందం భావిస్తోంది. చిరంజీవి రాకతో ఈ వేడుక మరింత ప్రత్యేకంగా నిలవనుంది. కిరణ్ అబ్బవరం, శ్రీగౌరిప్రియ హీరోహీరోయిన్లుగా రవి నంబూరి ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, మణిశర్మ సంగీతాన్ని అందించారు.




# ఐశ్వర్యలో ఆ అణకువే నచ్చుతుంది: జయా బచ్చన్ పాత వ్యాఖ్యలు వైరల్

బాలీవుడ్ నటి, మాజీ విశ్వసుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌పై ఆమె అత్త, సీనియర్ నటి జయా బచ్చన్ గతంలో కురిపించిన ప్రశంసలు మరోసారి వార్తల్లో నిలిచాయి. తన కోడలు ఐశ్వర్య తమ కుటుంబంలో ఎంత అన్యోన్యంగా కలిసిపోయారో, అంతటి స్టార్‌డమ్ ఉన్నప్పటికీ ఆమె ఎంతటి అణకువతో ఉంటారో జయా బచ్చన్ ఒక సందర్భంలో వివరించారు. దీనికి సంబంధించిన పాత వీడియో క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కరణ్ జోహార్ నిర్వహించే ప్రముఖ చాట్ షో 'కాఫీ విత్ కరణ్'లో పాల్గొన్న సందర్భంగా జయా బచ్చన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఐశ్వర్య చాలా మంచి మనసున్న వ్యక్తి. ఆమెకు నా పట్ల ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయి. తను కూడా పెద్ద స్టార్ అయినప్పటికీ, మేమంతా కలిసి ఉన్నప్పుడు ఎప్పుడూ తన హోదాను ప్రదర్శించుకోదు. ఎంతో హుందాగా ఉంటూ, ఇతరుల మాటలను నిశ్శబ్దంగా వింటుంది. ఆమెలోని ఈ గుణం నాకు ఎంతగానో నచ్చుతుంది," అని జయ కొనియాడారు. కేవలం కుటుంబ సభ్యులతోనే కాకుండా, తమ స్నేహితులతో కూడా ఐశ్వర్య ఎంతో సాన్నిహిత్యంగా మెలుగుతారని జయ ఆనందం వ్యక్తం చేశారు. ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్‌ల వివాహం 2007 ఏప్రిల్ 20న జరిగిన విషయం తెలిసిందే. వీరికి 2011లో ఆరాధ్య అనే కుమార్తె జన్మించింది. 'కుచ్ నా కహో', 'ధూమ్ 2', 'గురు', 'రావణ్' వంటి పలు చిత్రాల్లో అభిషేక్, ఐశ్వర్య కలిసి నటించారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com